దామోదర్ క్షేమంగానే ఉన్నాడు

మావోయిస్టు పార్టీ సౌత్ జోనల్ ప్రతినిధి సోమతేర్ సమత

ఏటూరునాగారం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ క్షేమంగానే ఉన్నాడని ఆ పార్టీ ప్రకటించింది. మావోయిస్టు సౌత్ జోన ల్ ప్రతినిధి సోమతేర్ అలియాస్ సమత పేరుతో మీడియాకు ఈ మేరకు శనివారం సుదీర్ఘ లేఖను విడుదల చేశారు. 2025 జనవరి 16, 17 తేదీల్లో 8 వేల మంది పోలీసు బలగాలతో బీజాపూర్ జిల్లా లోని సింగవరం, తుండెపల్లి, మల్లంపెంట, పూజారి కంకేర్, తేమ ల్కట్టి గ్రామాల ప్రజలపై పిరికిపంద దాడులు జరిగాయని పేర్కొ న్నారు. ఈ దాడుల్లో 8 మంది మావోయిస్టులు అమరులయ్యారని తెలిపారు. అమరులైన మావోయిస్టులకు పార్టీ నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అమరులైన వారి ఆశయాలను సాధించుకుంటామని తెలిపారు. ప్రజల్లో అయోమయం, నైరాశ్యం సృష్టించేందుకే పోలీసు లు తమ పార్టీ పేరుతో నకిలీ స్టేట్మెంట్లు ఇచ్చారని విమర్శించారు. మావోయిస్టు తెలంగాణ కార్యదర్శి దామోదార్‌తో పాటు ఇతర సహచరులు క్షేమంగానే ఉన్నారని తెలిపారు. మావోయిస్టు పార్టీ పేరుతో నకిలీ లేఖలను సృష్టించే వారిని గుర్తించి, స్వతంత్ర విచారణ జరిపి ద్రోహులను కఠినంగా శిక్షించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివాసీ నేతలు, జర్నలిస్టులు, మేధావులు, ప్రతిపక్ష పార్టీలు ఈ మారణకాండపై విచారణ జరిపి వెంటనే నిజానిజాలను నిగ్గుతేల్చా లని నంబర్ వన్ ద్రోహి, తీవ్రవాద, కార్పొరేట్ భక్త ఫాసిస్ట్ బీజేపీని పూర్తిగా పాతర పెడతామని పేర్కొన్నారు. కార్పొరేటీకరణ- సైనికీక రణ కగార్ పోరుకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఇటీవల జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌లో పోరాడి అసు వులు బాసిన అమరుల త్యాగాలు వృథా కావని, పోలీసుల నెత్తుటి బాకీ తీర్చుకుంటామని హెచ్చరించారు.

ఆలయాన్ని ఎండోమెంట్‌లో చేర్చడం సరికాదు

వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్

భూపాలపల్లిటౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లిలోని వెంకటేశ్వర ఆలయాన్ని అడ్డదారిలో ఎండోమెంట్‌లో చేర్చడం సరికా దని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు దేవరావు, బజరంగ్‌దళ్ జిల్లా నాయకుడు శ్యామ్‌లాల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక దేవాలయాల్లో సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించకుండా వెంకటేశ్వర దేవాలయాన్ని ఎండోమెంట్ పరిధిలోకి తీసుకోవడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. కాళే శ్వరంలోని ఆలయం గర్భగుడిలో షూటింగ్ చేస్తే చర్యలు తీసుకో కుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆలయాలపై రాజకీయాలు మానుకుని వాటి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు.

టాబ్లెట్లు వేసుకుని ఒకరి ఆత్మహత్య


వెంకటేశ్వర్లు (ఫైల్)

వెంకటాపురం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): టాబ్లెట్లు వేసుకుని ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వాడగూడెంలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వాడగూడెం గ్రామానికి చెందిన గుండా రఘు వెంకటేశ్వర్లు (46) కొంతకాలంగా కడుపునొప్పితో బాధ పడుతున్నాడు. భార్య అంజలి సైతం అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. ఈనెల 23న వెంకటాపురం మండల కేంద్రంలోని తన కూతురు ఇంటికి వెళ్లొస్తానని చెప్పి వెంకటేశ్వర్లు బయటకు వెళ్లాడు. జీవితంపై విరక్తి కలిగి బెస్తగూడెం గ్రామశి వారులోని రోడ్డుపక్కన గల అటవీప్రాంతంలో టాబ్లెట్లు వేసు కుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపారు.

మినీ మేడారం జాతరను రద్దు చేయాలి

- ఆదివాసీ ఇలవేల్పుల పండుగలకు నిధులు కేటాయించాలి
- మంత్రి సీతక్కను కోరిన చంద వంశీయులు

ములుగు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మినీ మేడారం జాతర పేరుతో కోయ, ఆదివాసీ ఇలవేల్పుల ప్రాముఖ్యతను దెబ్బతీయొద్దని చంద వంశీయులు కోరుతున్నారు. ఇలవేల్పుల ప్రాచుర్యాన్ని తగ్గిస్తూ సంస్కృతీ సంప్రదాయాలకు విఘాతం కలిగిస్తున్న మినీ జాతరను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. శనివారం చంద వంశీయులు, కోయ పెద్దలు చంద లింగయ్య దొర, చంద వీరయ్య, అన్నవరం హనుమంతరావు, చంద మహేష్, అన్నవరం హనుమంతరావులు రాష్ట్ర మంత్రి సీతక్కను ములుగులోని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. రెండేళ్లకోసారి మేడారంలో సమ్మక్క, సారలమ్మ జాతరను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని, ఆసియాలోనే అతిపెద్ద జాతరగా ప్రాచుర్యం పొందడం హర్షణీయమన్నారు.

ప్రతీ ఏడాది వచ్చే మాఘ పున్నమికి కోయ గిరిజనులు తమ గొట్టు, గోత్రాల వారీగా ఇలవేల్పులను కొలుచుకుంటూ గూడాలలో పండుగలు చేసుకుంటారని తెలిపారు. వ్యాపారం, లాభాపేక్ష ఉద్దేశంతో గత మూడు పర్యాయాలుగా మేడారంలో మినీ జాతర నిర్వహిస్తుండటంతో తమ ఇలవేల్పుల ప్రాముఖ్యత, ఆదివాసీల సంస్కృతీ సంప్రదాయాలకు ప్రాముఖ్యత తగ్గుతోందని పేర్కొన్నారు. మినీ జాతర నిర్వహణను వెంటనే రద్దు చేసి గొట్టు, గోత్రాల వారీగా జరిగే జాతరలకు నిధులు మంజూరు చేసి అభివృద్ధిపర్చాలని కోరారు.


మంత్రి సీతక్కకు వినతిపత్రం సమర్పిస్తున్న చంద వంశస్తులు

ప్రజల కోసం ప్రాణత్యాగం చేసింది కమ్యూనిస్టులే

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు


మానుకోటలో సెప్టెంబరు-17 స్ఫూర్తి చిహ్నం ఆవిష్కరణలో సాంబశివరావు, బలరాంనాయక్, ఎమ్మెల్యేలు

మహబూబాబాద్ టౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : దేశం కోసం.. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడి ప్రాణత్యాగాలు చేసింది.. కమ్యూనిస్టులేనని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మహబూబాబాద్ మూడుకొట్ల సెంటర్‌లో ఏర్పాటు చేసిన తొలి ఎమ్మెల్యే తీగల సత్యనారాయణరావు విగ్రహాన్ని, వీర తెలంగాణ సాయుధ పోరాట సెప్టెంబరు-17 స్ఫూర్తి చిహ్నాంను శనివారం ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అధ్యక్షతన సీపీఐ శతాబ్ది ఉత్సవసభను నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాబోయే రోజులన్నీ కమ్యూనిస్టులేవనని ప్రపంచ దేశాల్లో నేపాల్, ఉత్తర కొరియా, చైనా లాంటి దేశాల్లో కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉందని చెప్పారు. ప్రశ్నించే వారే కమ్యూనిస్టులని ఎర్ర జెండాను చూస్తే ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు వణుకుపుడుతుందన్నారు. 2026 మార్చి వరకు దేశంలో నక్సలైట్లను ఉంచమని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చెబుతున్నారని, చనిపోతున్న వారెవరు మన తమ్ముల్లే కదా! వారు సీపీఐ నుంచి విడిపోయిన వారేనని చెప్పారు. పేదల కోసం పోరాడే వాళ్ల అడవులు, జైల్లో ఉంటూంటే దోపిడీదారులు చట్టసభల్లోకి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యలపై అలుపెరగని పోరు

సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యుడు వెంకట్‌రెడ్డి

1925లో కమ్యూనిస్టు పార్టీ పుట్టిందని, నాటి నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు కొనసాగించినట్లు సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచందర్‌నాయక్ మాట్లాడుతూ మార్పుకోరే వారు కమ్యూనిస్టులని, గత ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ కలిసి రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను కూకటి వేళ్లతో పేకిలించినట్లు చెప్పారు. మానుకోట ఎంపీ పోరిక బలరాంనాయక్ మాట్లాడుతూ పేదల పక్షాన పోరాడిన తీగల సత్యనారాయణరావు ఆశయాలను కొనసాగించాలని సూచించారు. మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ మాట్లాడుతూ తొలి ఎమ్మెల్యే తీగల సత్యనారాయణరావు స్ఫూర్తిదాయకమని చెప్పారు.

తొలుత ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ నుంచి మూడు కొట్లసెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎర్ర జెండాలు, రెడ్ షర్టులతో పార్టీ శ్రేణులు ర్యాలీలో పాల్గొనడంతో మానుకోట పట్టణం ఎరుపెక్కింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రాంమోహన్‌రెడ్డి, తొలి ఎమ్మెల్యే తీగల సత్యనారాయణరావు కుటుంబసభ్యులు విజయ, రేణుక, అరుణ, కమలాకర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, తమ్మెర విశ్వేశ్వరరావు, సీపీఐ మునిసిపల్ ఫ్లోర్‌లీడర్, బి.అజయ్‌సారథి రెడ్డి, నల్లు సుధాకర్‌రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, నీరజారెడ్డి, పెరుగుకుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, చిదిరాల జ్ఞానేశ్వర్, నెల్లూరి నాగేశ్వర్‌రావు, మేక వీరన్న, కేతరాజు ఉప్పలయ్య, పాండు రంగాచారి, నక్క నాగార్జున, భిక్షపతి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

సెల్‌ఫోన్ తెచ్చిన తగాదాతో ఆత్మహత్య

ఇనుగుర్తి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మహ బూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం రాముతండా శివారు రూప్లాతండాకు చెందిన నూనావత్ వెన్నెల (25) గడ్డినివారణ మందుతాగి, చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి వరంగల్ ఎంజీఎంలో మృతి చెందినట్లు ఎస్ఐ మురళీధర్‌రాజ్ తెలిపారు. ఈనెల 2న వెన్నెల కుమారుడు సెల్‌ఫోన్‌లో ఆటలాడుతూ కిందపడేయడంతో పాడై పోయింది. దీంతో తన కుమారుడిని కొట్టడంతో విషయం తెలిసిన ఆమె భర్త వెన్నెలను కొట్టాడు. క్షణికావేశంతో అదేరోజున గడ్డిమందు తాగింది. ఆమెను వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తల్లి పద్మ శనివారం ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.


వెన్నెల (ఫైల్)

బోర్లకు అనుమతి ఇవ్వాలని రైతుల ధర్నా


ధర్నా చేస్తున్న రైతులు

గోవిందరావుపేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ భూముల్లో బోర్లు వేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ రైతులు నిరసనకు దిగారు. రైతు సంఘం ఆధ్వర్యంలో ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని పస్రా ఫారెస్టు కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రైతుసంఘం రాష్ట్ర నాయకుడు తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ 60 సంవత్సరాల నుంచి రైతులు రెవెన్యూ భూముల్లో కాస్తుకబ్జాలో ఉన్నారని, సర్వేనంబర్ 175లో 2,200 ఎకరాలు, రెవెన్యూభూమి సర్వేనంబర్ 95లో 30ఎకరాలు, సర్వేనంబర్ 41లో 183 ఎకరాలు ఉన్నాయని అన్నారు. ఈ భూముల్లో ఏజో విడత భూ పంపిణీలో ప్రభుత్వం అసైన్‌మెంట్ పట్టాలు ఇచ్చిందని, అంతేకాకుండా సర్వేనంబర్ 175లో అప్పటి సీఎం కేసీఆర్ ధరణి పట్టాలు ఇచ్చారని అన్నారు. ఆభూముల్లో రైతులు బోర్లు వేసుకునేందుకు ప్రయత్నిస్తుంటే పస్రా ఫారెస్టు ఎఫ్ఆర్‌వో బోర్లు వేయకుండా అడ్డం తిరిగి రైతులను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. వెంటనే రైతులు బోర్లు వేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని, లేనట్లయితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు మారపోయిన సారయ్య, పుష్పాల రాజన్న, గజ్జి ఎలేందర్, లకావత్ రాంచందర్, అంబాల మురళి, అన్నమయ్య, సల్లూరి రామకృష్ణ, బుర్రి వీరయ్య, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో శాశ్వత వైద్యశాలను ఏర్పాటు చేయాలి

మంత్రి సీతక్కకు డీఎంహెచ్‌వో విజ్ఞప్తి

ములుగు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మేడారంలో శాశ్వత ప్రాతిపదికన 30పడకల సామాజిక వైద్యశాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను ములుగు డీఎంహెచ్‌వో గోపాల్ రావు కోరారు. క్యాంపు కార్యాలయంలో మం త్రిని శనివారం కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. జాతరతో సంబంధం లేకుండా నిరంతరం భక్తులు తరలివస్తుండటంతో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఫిబ్రవరిలో జరిగే చిన్న జాతర కోసం మెడికల్ క్యాంపుల నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు వెల్లడించారు. మౌలిక సౌకర్యాల కల్పన, మందులకు నిధులు సమకూర్చాలని కోరారు.

ములుగు ఏరియా వైద్యశాలలో ఎంఆర్ఐ స్కాన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా మల్లంపల్లిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటుకు సహకారమందించాలని విన్నవించారు. ఆయన వెంట టీబీ నియంత్రాణాధికారి డాక్టర్ చంద్రకాంత్ ఉన్నారు.


సీతక్కను సన్మానించిన జేఏసీ నాయకులు

మంత్రి సీతక్కను శనివారం ములుగులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ సంఘాల జేఏసీ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు లేని పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటుకు ఆన్‌లైన్ గ్రీవెన్స్‌కు శ్రీకారం చుట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ నాగేశ్వర్‌రావు, జిల్లా అధ్యక్షుడు బర్మావత్ శ్రీనివాస్, వివిధశాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


మేడారం చిన్న జాతర ప్రణాళికను మంత్రి సీతక్కకు వివరిస్తున్న డీఎంహెచ్‌వో

మాదిగ ఉద్యమ నేతకు పద్మశ్రీ

(5వ పేజీ తరువాయి)



వరంగల్‌లోనే గడిచింది. ప్రాథమిక విద్య న్యూశాయంపేటలోని ప్రభుత్వ పాఠశాలలో సాగగా, పదోతరగతి, ఇంటర్ హనుమకొండలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల, జూనియర్ కళాశాలలో చేశారు.

అణగారిన వర్గాల కోసం..

మంద కృష్ణమాదిగ మొదట పీపుల్స్‌వార్ పార్టీ సానుభూతి పరుడిగా పని చేశారు. చిన్నతనం నుంచే అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడే తత్వం ఉన్న ఆయన పీపుల్స్‌వార్‌లో చేరి కొంత కాలం సీవోగా పని చేసి అరెస్టయ్యారు. నక్సల్స్ సానుభూతి పరుడైప్పటికీ ఆయన ఆ తర్వాత కాలంలో చట్టపరమైన మార్గాల ద్వారా అట్టడుగు దళిత వర్గాల హక్కులను సాధించేందుకు తీవ్రవాదాన్ని విడిచిపెట్టారు. తర్వాత చదువుకు స్వస్తి చెప్పి పూర్తిగా సామాజిక కార్యకర్తగా పలు ప్రజా ఉద్యమాల్లో మరింత చురుకుగా పాల్గొనడం ప్రారంభించారు. రిజర్వేషన్ల అమలులో మాదిగలకు జరుగుతున్న అన్యాయంపై గళం విప్పారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పాటు చేసి మూడు దశాబ్దాలుగా ఉద్యమిస్తున్నారు.

ఎంఆర్‌పీఎస్ ఆవిర్భావం:

1994 జులై 7న ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో మాదిగ దండోరా నినాదంతో కృష్ణమాదిగ నేతృత్వంలో మొదట 20 మంది యువకులతో ఎంఆర్‌పీఎస్ ఆవిర్భవించింది. ఎస్సీ రిజర్వేషన్లను ఎస్సీ కులాల జనాభా నిష్పత్తి ప్రకారం విభజించి దళితుల్లో అత్యధికంగా వెనుకబడి కులాలకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో దండోర ఉద్యమం కృష్ణమాదిగ నాయకత్వంలో ముందుకు సాగింది. అణగారిన కులాల ఆత్మగౌరవం, సమన్యాయం డిమాండ్‌తో బయలుదేరిన దండోరా ఉద్యమం అనతి కాలంలోనే నాటి ఉమ్మడి రాష్ట్రంలో బలమైన ఉద్యమ సంస్థగా ఎదిగి.. అణగారిన కులాల గొంతుకగా నిలిచింది. దండోరా ఉద్యమం ఇచ్చిన స్ఫూర్తితో రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటకల్లో సైతం ఎస్సీ వర్గీకరణ ఉద్యమాలు బయలుదేరాయి. రాష్ట్రాల ఎల్లలు దాటిన ఈ ఉద్యమం దేశంలోనే దళిత హక్కులపై దేశవ్యాప్తంగా సరికొత్త చర్చకు దారి తీసింది. ఆత్మన్యూనతా భావంతో బాధపడుతున్న మాదిగలు చివరకు పేరు చివరన మాదిగ అని జోడించుకునే స్థాయికి వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపిన ఘనత మందకృష్ణకే దక్కుతుంది. విస్తృత దళిత ఉద్యమంలో భాగంగా మంద కృష్ణ 1985లో కారంచేడు, 1991లో సుందూరుల్లో జరిగిన మారణ కాండలపై గళమెత్తారు.

మానవీయ ఉద్యమాలకూ..

మంద కృష్ణమాదిగ తనదైన పద్ధతిలో ఓ వైపు మాదిగ హక్కుల కోసం ఉద్యమిస్తూనే మరో వైపు పలు మానవీయ ఉద్యమాలను సైతం చేపట్టారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హయాంలో గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత వైద్యం అందచేయాలనే ఉద్యమానికి కూడా దండోరా ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు.

చాలా కాలంగా పాలకుల నిర్లక్ష్యానికి గురైన వికలాంగుల పక్షాన కూడా మంద కృష్ణ నిలబడ్డారు. వీరికి సరైన న్యాయం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం నడిపారు. మంద కృష్ణ పోరాట ఫలితంగానే తెలుగు రాష్ట్రాల్లోని వికలాంగులకు ప్రస్తుతం పింఛన్ అందుతోంది. వృద్ధులు, వితంతువుల పక్షాన కూడా ఆయన పలు పోరాటాలు చేశారు.

రాజకీయాల్లో క్రియాశీలకంగా..

మంద కృష్ణ మాదిగ ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని వివిధ రూపాల్లో విస్తరిస్తూనే రాజకీయాల్లో సైతం క్రియాశీలకంగా వ్యవహరించారు. 2004 ఎన్నికల్లో ఖమ్మం జిల్లా మధిర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా, 2009లో మరో సారి అదే నియోజకవర్గం నుంచి త్రిలింగ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2014లో తన సొంత పార్టీ అయిన మహాజన సోషలిస్టు పార్టీ పక్షాన వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి పోటీ చేసినప్పటికీ గెలుపు సాధించలేకపోయారు.

ప్రధాని మోదీకి సన్నిహితంగా..

దండోరా ఉద్యమ నేపథ్యంగానే మంద కృష్ణ మాదిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సన్నిహితుడయ్యాడు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన మాదిగ దండోర విశ్వరూప సభకు స్వయంగా హాజరైన నరేంద్ర మోదీ ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి తన మద్దతు ప్రకటించారు. ఇటీవల లోకసభ ఎన్నికల సందర్భంగా హనుమకొండలో జరిగిన బీజేపీ ఎన్నికల ప్రచార సభల్లో నరేంద్ర మోదీ, కృష్ణమాదిగ వేదికను పంచుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణ చేసి తీరుతామని మోదీ ప్రకటించారు. ఆ సమయంలో భావోద్వేగానికి గురైన కృష్ణమాదిగ కన్నీరు పెట్టుకున్నారు. దీంతో ఆయన్ను మోదీ హత్తుకుని ఊరడించిన సన్నివేశం నేటికీ అందరి కళ్లలో మెదులుతూనే ఉంది. ఇక 30 ఏళ్ల పాటు ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ సాగించిన పోరాటం చివరకు ఫలించే దశకు చేరుకుంది. గతేడాది ఆగస్టు 1 సుప్రీం కోర్టు కూడా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. కానీ అమల్లో ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నాయంటూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో వేల గొంతుకలు.. లక్ష డప్పులు కార్యక్రమం ద్వారా ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు.

మందకృష్ణ మాదిగ గురించి..



తల్లిదండ్రులు : కొమురమ్మ, కొమురయ్య
భార్య : జ్యోతి
సంతానం : ఒక కూతురు, ఇద్దరు కుమారులు
జననం : 1965
స్వస్థలం : హనుమకొండ హంటర్ రోడ్డులోని న్యూశాయంపేట
విద్యాభ్యాసం : న్యూశాయంపేటలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య, హనుమకొండలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల, జూనియర్ కళాశాలల్లో పదో తరగతి, ఇంటర్ చదివారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబాబాద్
ఆదివారం 26 జనవరి 2025





చిన్ననాటి నుంచే అణగారిన వర్గాల హక్కుల సాధనపై తపన

తొలుత సామాజిక కార్యకర్తగా.. ఆ తర్వాత ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడిగా..



మానుకోట తొలి ఎమ్మెల్యే తీగల సత్యనారాయణ రావు విగ్రహాన్ని ఆవిష్కరించి, నివాళులర్పిస్తున్న సాంబశివరావు, బలరాం నాయక్, ఎమ్మెల్యేలు

సీపీఐ శతాబ్ది ఉత్సవ సభలో మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు



ప్రజల కోసం ప్రాణత్యాగం చేసింది కమ్యూనిస్టులే

- ఎర్రజెండాను చూస్తే.. మోదీ, అమిత్‌షాకు వణుకు
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

6



మాదిగ దండోర విశ్వరూప సభలో భావోద్వేగానికి గురైన మందకృష్ణను హత్తుకున్న ప్రధాని నరేంద్ర మోదీ (ఫైల్)

మాదిగ ఉద్యమ నేతకు పద్మశ్రీ

కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక అవార్డుకు మంద కృష్ణమాదిగ ఎంపిక

- అనేక ప్రజా పోరాటాలకు ఆధ్యుడిగా నిలిచిన దళిత నాయకుడు
- దండోరా, పలు మానవీయ ఉద్యమాలతో కొత్త స్ఫూర్తి
- రాజకీయంగానూ క్రియాశీలక పాత్ర

హనుమకొండ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ప్రజా ఉద్యమ నాయకుడిగా, మానవీయ పోరాటాలకు ఆద్యుడిగా పేరున్న.. మాదిగల ఆత్మగౌరవం, రిజర్వేషన్ల సాధన కోసం పోరాడుతున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అత్యంత ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు. ప్రజావ్యవహారాల కేటగిరీలో రాష్ట్రం నుంచి ఆయనకు ఈ పురస్కారం దక్కింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన పద్మశ్రీ అవార్డుల్లో ఏడుగురు తెలుగువారు ఎంపికవగా వారిలో మంద కృష్ణ ఒకరు. కృష్ణమాదిగ హనుమకొండ జిల్లా హంటర్ రోడ్డులోని న్యూశాయంపేటలో 1965లో జన్మించారు. తండ్రి పేరు కొమురయ్య, తల్లి కొము రమ్మ. భార్య జ్యోతి, ముగ్గురు సంతానం. ఒక కూతురు, ఇద్దరు కుమారులుండగా.. కూతురు వైద్యురాలు. కృష్ణమాదిగ బాల్యమంతా

మిగతా 6వ పేజీలో..

సంబురానికి.. సర్వం సిద్ధం

- మానుకోట ఎన్టీఆర్ స్టేడియంలో జెండాను ఆవిష్కరించనున్న కలెక్టర్
- రైల్వేస్టేషన్, బస్టాండ్, ప్రధాన కూడళ్లలో పోలీసుల తనిఖీలు



నేటి గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



రైల్వే స్టేషన్‌లో తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులు

మహబూబాబాద్, జనవరి25 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఆదివారం జరిగే గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. సంబురాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధమైంది. మానుకోట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నేడు జరిగే వేడుకలకు ముస్తాబు చేశారు. అతిథులు ఆసీనుల య్యేందుకు ప్రత్యేకంగా వేదికను తయారు చేశారు. ఇరువైపుల ప్రజాప్రతిని ధులు, అధికారులు, ప్రజలు గణతంత్ర వేడుకలను వీక్షించేందుకు షామి యానాలను వేసి, సీటింగ్ ఏర్పాటు చేశారు. ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి ఎన్టీఆర్ స్టేడియాన్ని సందర్శించి, గణతంత్ర దినోత్సవ ఏర్పా ట్లను పర్యవేక్షించారు.

కార్యక్రమాలు ఇలా..

జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం ఉదయం 9 గంటల కు కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. 9 గంటల నుంచి 9.05 వరకు వందన స్వీకారం, 9.05 నుంచి 9.20 వరకు మార్చ్ పాస్ట్ పరేడ్, 9.20 నుంచి 9.30 గంటల వరకు కలెక్టర్ సందేశం ఇవ్వనున్నారు. 9.30 నుంచి 9.40 వరకు స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, 9.40 నుంచి 9.55 వరకు విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయి. ఉదయం 9.55 నుంచి 10.30 వరకు జిల్లాలో ఉత్తమసేవలం దించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేస్తారు. 10.30 నుంచి 10.45 వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శి స్తారు. సాయంత్రం 5 గంటలకు కలెక్టరేట్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ప్రధాన కూడళ్లలో తనిఖీలు..

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్‌లో ఎలాం టి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ ఆదేశాలతో టౌన్‌సీఐ పెండ్యాల దేవేందర్ సారథ్యంలో బాంబ్‌స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేపట్టారు. జన సంద్రోహం ఉండే ప్రధాన కూడళ్లతో పాటు రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్‌లల్లో తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా కన్పించిన వ్యక్తులను, ప్రయాణీకుల బ్యాగులను పోలీ సులు క్షుణ్ణంగా పరిశీలించారు.



మానుకోట ఎన్టీఆర్ స్టేడియంలో గణతంత్ర వేడుకల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీవో కృష్ణవేణి

నేడు నాలుగు పథకాలు ప్రారంభం

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

మహబూబాబాద్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : గణతంత్ర దినోత్సవం సందర్భం గా ఆదివారం నాలుగు నూతన సంక్షేమ పథకాల అమలును ప్రారంభించనున్నట్లు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికు మారి అన్నారు. హైదరాబాద్‌నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో శనివారం సాయంత్రం వీసీ నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించిన అధికారులను అభినందించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ పథకా లను లాంఛనంగా ప్రతీ మండలంలోని ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభు త్వం నిర్ణయించిందని చెప్పారు.

ఎంపిక చేసిన గ్రామాల్లో మధ్యాహ్నం ఒంటి గంటకు నాలుగు పథకాలను అధికా రికంగా ప్రారంభించాలని సూచించారు. గ్రామసభల్లో స్వీకరించిన నూతన దరఖా స్తులను పరిశీలించి అర్హులు ఉంటే లబ్ధిదా రుల జాబితాలో చేర్చాలని చెప్పారు. అనం తరం కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మండల ప్రత్యేక అధికారులతో వీసీ నిర్వహించి, నాలుగు ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షించారు. జిల్లా అదనపు కలెక్టర్లు లెని న్‌వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మచారి తదిత రులు పాల్గొన్నారు.



వీసీలో పాల్గొన్న జిల్లాకలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

తొర్రూరును అన్నివిధాలా అభివృద్ధి చేశాం

- పట్టణంలో వందపడకల ఆస్పత్రిని నిర్మించాలి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



సమావేశంలో మాట్లాడుతున్న దయాకర్‌రావు

తొర్రూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : తొర్రూరు మునిసిపాలిటీని గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్నివిధాల అభివృద్ధి చేసిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం తొర్రూరులోని పార్టీ కార్యాలయంలో బీఆర్‌ఎస్ మునిసిపల్ కౌన్సి లర్ పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా వారిని సన్మానించి, ఆయన మాట్లాడారు. తొర్రూరును వందకోట్ల రూపాయలతో అభివృద్ధి చేపట్టానని, పట్టణానికి యతిరాజారావు పార్కు, మోడల్ మార్కెట్, మైనార్టీ హాస్టల్, భగీరథ కార్యాలయం, సీసీ రోడ్లు, మం చినీటి ట్యాంక్‌లు, డ్రైనేజీలు లాంటి అభివృద్ధి పనులను బీఆర్‌ఎస్ ప్రభుత్వమే చేసిందన్నారు. ఎన్నికల ముందు చేసిన వందపడకల ఆస్పత్రిని పట్టణంలోనే నిర్మించాలని, శివార్లలో నిర్మిస్తే ఊరుకునేది లేదన్నారు. అన్నారం రోడ్డులోని ఎండోమెంట్ దేవాలయంలో సంబం దిత అధికారులతో మాట్లాడి నిర్మాణం చేపట్టాలన్నారు. ప్రజల యోగక్షేమాల కోసం తాను రూ.36 కోట్లతో వంద పడకల ఆస్పత్రిని మంజూరు చేయించానని తెలిపారు. రేవంత్‌రెడ్డి దావోస్ అమెరికా పర్యటనలో వచ్చిన పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయా లన్నారు. రేవంత్ రెడ్డికి ఇదే చివరిపదవీ అని, భవిష్యత్‌లో ఏ పదవీ రాదన్నారు. మం త్రి అయ్యే అవకాశంలేని వ్యక్తి సీఎం కావడంతో ప్రజలకు అమలుకాని హామీలు ఇచ్చి మోసం చేశాడని విమర్శిం చారు. రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే పనితీరులో పోటీ పడాలన్నారు. తాను మంజూరు చేసిన పనులన్నీ నియోజకవర్గ ఎమ్మెల్యే నిలిపి వేశారని, ప్రజలను ఇబ్బంది పెట్టవద్దన్నారు. వెంటనే అభివృద్ధి పను లు ప్రారంభించాలన్నారు. ఐదేళ్ల కాలంలో మునిసిపల్ కౌన్సిలర్‌లు ఆయా వార్డుల్లో చేసిన అభివృద్ధి పనులను దయాకర్ రావుతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీతారాములు, డాక్టర్ సోమేశ్వర్‌రావు, శ్రీనివాస్, బిందు శ్రీను, అంజయ్య, మణిరాజ్, కుర్ర శ్రీను, ఆర్. వెంకన్న, శ్రీనివాస రావు, జైసింగ్, బీఆర్‌ఎస్ కౌన్సిలర్‌లు ఉన్నారు.

నర్సు చెంప చెళ్లుమనిపించిన వైద్యురాలు

- రోగులు వచ్చారని చెప్పినందుకు ఆగ్రహం
- గూడూరు సీహెచ్‌సీలో ఘటన



సీహెచ్‌సీలో నర్సుతో గొడవ పడు తున్న వైద్యురాలు సునీత

గూడూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం సాయంత్రం విధుల్లో ఉన్న ఓ నర్సుపై స్త్రీవైద్య నిపుణురాలు సునీత చేయి చేసుకున్నారు. ఆస్పత్రి వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం. ఇన్‌వార్డులో ఏఎన్‌ఎం (నర్సు)లు సరళ, చంద్రకళ విధులు నిర్వ హిస్తున్నారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లోని వైద్యపరీక్షలు నిర్వహించే గదికి ఒకరు కుక్కకాటుతో, మరొకరు తలనొప్పితో ఇద్దరు రోగులు ఇన్ వార్డుకు వచ్చారు. అక్కడ వైద్యురాలు అందుబాటులో లేకపోవడంతో నర్సు సరళ పేషెంట్లు వచ్చారని సునీతకు ఫోన్ చేశారు. దీంతో వైద్యుల విశ్రాంతి గదిలో ఉన్న డాక్టర్ సునీత ఇన్‌వార్డుకు వచ్చి 'చిన్నచిన్న చికిత్సలు మేనేజ్ చేయలేవా, ప్రతీ చిన్న దానికి నాకుఫోన్ చేస్తావా, నేను ఫోన్ మాట్లాడుతుంటే ఎందుకు ఫోన్‌కట్ చేశావు' అంటూ ఆగ్రహంతో ఊగిపోతూ సరళ చెంపచెళ్లు మనిపించింది. ఇద్దరి మధ్య మాటమాట పెరిగి ఘర్షణకు దారితీసింది. దీనిపై నర్సు సరళ ఆస్పత్రి సూపరింటెం డెంట్ వీరన్నకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై సూపరింటెండెంట్ వీరన్నను వివరణ కోరగా.. నర్సుపై వైద్యురాలు దాడి చేసిన ఘటన తన దృష్టికి వచ్చిందని, దీనిపై జిల్లా వైద్య విధాన పరిషత్ కోఆర్డినేటర్ వెంకట్రాములుకు సమా చారం అందించానని తెలిపారు.

నకిలీ పురుగుల మందులతో నష్టపోయాం

చిల్కోడులో రైతుల ఆందోళన



చిల్కోడులో ఆందోళన చేస్తున్న రైతులు

డోర్నకల్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : నకిలీ పురుగుమందులను పిచికారి చేసి, నష్టపోయామని చిల్కోడుకు చెందిన రైతులు శని వారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము సాగు చేసిన మిర్చితోటపై నల్లతామర పురుగు ఆశించడంతో దాని నివారణ కోసం గ్రామంలోని కృష్ణ ట్రేడర్స్ బాలాజీ ఫర్టిలైజర్స్ షాపుల్లో ఎండోఫిల్ ఎలక్ట్రో పురుగుల మందును కొను గోలు చేసి మిర్చి పంటపై పిచికారి చేసినట్లు చెప్పారు. మందు పిచికారి చేసిన తర్వాత పంట దెబ్బతిందని ఆరోపించారు. దీంతో శని వారం మహబూబాబాద్ ఏడీఏ విజయచం దర్, డోర్నకల్ మండల వ్యవసాయాధికారి మురళీమోహన్‌తో కలిసి చిల్కోడులోని సదరు ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేశారు. వ్యవసా యాధికారులు వచ్చిన విషయాన్ని తెలుసు కున్న రైతులు పెద్దఎత్తున షాపుల వద్దకు చేరుకుని తమకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను మొరపెట్టుకున్నారు. దీంతో షాపులోని స్టాక్ రిజిస్టర్‌లు, మందుల కొనుగోలు రిజిస్టర్లను, రైతులకు మందులను విక్రయించిన రసీదు లను అధికారులు పరిశీలించారు. అనంతరం ఎండోఫిల్ ఎలక్ట్రోమందు శాంపిల్స్‌ను సేకరించి పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించారు. ఆ షాపు లను మూసివేయాలని రైతులు విజ్ఞప్తి చేయ డంతో అధికారులు వాటిని సీజ్ చేశారు. వచ్చి న నివేదిక ఆధారంగా తగు చర్యలు తీసుకుం టామని అధికారులు రైతులకు హామీ ఇవ్వ డంతో రైతులు ఆందోళన విరమించారు.

దామోదర్ క్షేమంగానే ఉన్నాడు

మావోయిస్టు పార్టీ సౌత్ జోనల్ ప్రతినిధి సోమతేర్ సమత

ఏటూరునాగారం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ క్షేమంగానే ఉన్నాడని ఆ పార్టీ ప్రకటించింది. మావోయిస్టు సౌత్ జోనల్ ప్రతినిధి సోమతేర్ అలియాస్ సమత పేరుతో మీడియాకు ఈ మేరకు శనివారం సుదీర్ఘ లేఖను విడుదల చేశారు. 2025 జనవరి 16, 17 తేదీల్లో 8 వేల మంది పోలీసు బలగాలతో బీజాపూర్ జిల్లా లోని సింగవరం, తుండెపల్లి, మల్లంపెంట, పూజారి కంకేర్, తేమ ల్బట్టి గ్రామాల ప్రజలపై పిరికిపంద దాడులు జరిగాయని పేర్కొన్నారు. ఈ దాడుల్లో 8 మంది మావోయిస్టులు అమరులయ్యారని తెలిపారు. అమరులైన మావోయిస్టులకు పార్టీ నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అమరులైన వారి ఆశయాలను సాధించుకుంటామని తెలిపారు. ప్రజల్లో అయోమయం, నైరాశ్యం సృష్టించేందుకే పోలీసు లు తమ పార్టీ పేరుతో నకిలీ స్టేట్‌మెంట్లు ఇచ్చారని విమర్శించారు. మావోయిస్టు తెలంగాణ కార్యదర్శి దామోదార్‌తో పాటు ఇతర సహచరులు క్షేమంగానే ఉన్నారని తెలిపారు. మావోయిస్టు పార్టీ పేరుతో నకిలీ లేఖలను సృష్టించే వారిని గుర్తించి, స్వతంత్ర విచారణ జరిపి ద్రోహులను కఠినంగా శిక్షించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివాసీ నేతలు, జర్నలిస్టులు, మేధావులు, ప్రతిపక్ష పార్టీలు ఈ మారణకాండపై విచారణ జరిపి వెంటనే నిజానిజాలను నిగ్గుతేల్చా లని నంబర్ వన్ ద్రోహి, తీవ్రవాద, కార్పొరేట్ భక్త ఫాసిస్ట్ బీజేపీని పూర్తిగా పాతర పెడతామని పేర్కొన్నారు. కార్పొరేటీకరణ- సైనికీక రణ కగార్ పోరుకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఇటీవల జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌లో పోరాడి అసు వులు బాసిన అమరుల త్యాగాలు వృథా కావని, పోలీసుల నెత్తుటి బాకీ తీర్చుకుంటామని హెచ్చరించారు.

ఆలయాన్ని ఎండోమెంట్‌లో చేర్చడం సరికాదు

వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్

భూపాలపల్లిటౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లిలోని వెంకటేశ్వర ఆలయాన్ని అడ్డదారిలో ఎండోమెంట్‌లో చేర్చడం సరికా దని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు దేవరావు, బజరంగ్‌దళ్ జిల్లా నాయకుడు శ్యామ్‌లాల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక దేవాలయాల్లో సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించకుండా వెంకటేశ్వర దేవాలయాన్ని ఎండోమెంట్ పరిధిలోకి తీసుకోవడం వెనుక అంతర్యమేమిటని ప్రశ్నించారు. కాళే శ్వరంలోని ఆలయం గర్భగుడిలో షూటింగ్ చేస్తే చర్యలు తీసుకో కుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆలయాలపై రాజకీయాలు మానుకుని వాటి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు.

టాబ్లెట్లు వేసుకుని ఒకరి ఆత్మహత్య


వెంకటేశ్వర్లు (ఫైల్)

వెంకటాపురం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): టాబ్లెట్లు వేసుకుని ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వాడగూడెంలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వాడగూడెం గ్రామానికి చెందిన గుండా రఘు వెంకటేశ్వర్లు (46) కొంతకాలంగా కడుపునొప్పితో బాధ పడుతున్నాడు. భార్య అంజలి సైతం అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. ఈనెల 23న వెంకటాపురం మండల కేంద్రంలోని తన కూతురు ఇంటికి వెళ్లొస్తానని చెప్పి వెంకటేశ్వర్లు బయటకు వెళ్లాడు. జీవితంపై విరక్తి కలిగి బెస్తగూడెం గ్రామశి వారులోని రోడ్డుపక్కన గల అటవీప్రాంతంలో టాబ్లెట్లు వేసు కుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపారు.

మినీ మేడారం జాతరను రద్దు చేయాలి

- ఆదివాసీ ఇలవేల్పుల పండుగలకు నిధులు కేటాయించాలి
- మంత్రి సీతక్కను కోరిన చంద వంశీయులు


మంత్రి సీతక్కకు వినతిపత్రం సమర్పిస్తున్న చంద వంశస్తులు

ములుగు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మినీ మేడారం జాతర పేరుతో కోయ, ఆదివాసీ ఇలవేల్పుల ప్రాముఖ్యతను దెబ్బతీయొద్దని చంద వంశీయులు కోరుతున్నారు. ఇలవేల్పుల ప్రాచుర్యాన్ని తగ్గిస్తూ సంస్కృతీ సంప్రదాయాలకు విఘాతం కలిగిస్తున్న మినీ జాతరను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. శనివారం చంద వంశీయులు, కోయ పెద్దలు చంద లింగయ్య దొర, చంద వీరయ్య, అన్నవరం హనుమంతరావు, చంద మహేష్, అన్నవరం హనుమంతరావులు రాష్ట్ర మంత్రి సీతక్కను ములుగులోని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. రెండేళ్లకోసారి మేడారంలో సమ్మక్క, సారలమ్మ జాతరను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని, ఆసియాలోనే అతిపెద్ద జాతరగా ప్రాచుర్యం పొందడం హర్షణీయమన్నారు.

ప్రతీ ఏడాది వచ్చే మాఘ పున్నమికి కోయ గిరిజనులు తమ గొట్టు, గోత్రాల వారీగా ఇలవేల్పులను కొలుచుకుంటూ గూడాలలో పండుగలు చేసుకుంటారని తెలిపారు. వ్యాపారం, లాభాపేక్ష ఉద్దేశంతో గత మూడు పర్యాయాలుగా మేడారంలో మినీ జాతర నిర్వహిస్తుండటంతో తమ ఇలవేల్పుల ప్రాముఖ్యత, ఆదివాసీల సంస్కృతీ సంప్రదాయాలకు ప్రాముఖ్యత తగ్గుతోందని పేర్కొన్నారు. మినీ జాతర నిర్వహణను వెంటనే రద్దు చేసి గొట్టు, గోత్రాల వారీగా జరిగే జాతరలకు నిధులు మంజూరు చేసి అభివృద్ధిపర్చాలని కోరారు.

ప్రజల కోసం ప్రాణత్యాగం చేసింది కమ్యూనిస్టులే

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు


మానుకోటలో సెప్టెంబరు-17 స్ఫూర్తి చిహ్నం ఆవిష్కరణలో సాంబశివరావు, బలరాంనాయక్, ఎమ్మెల్యేలు

మహబూబాబాద్ టౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : దేశం కోసం.. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడి ప్రాణత్యాగాలు చేసింది.. కమ్యూనిస్టులేనని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మహబూబాబాద్ మూడుకొట్ల సెంటర్‌లో ఏర్పాటు చేసిన తొలి ఎమ్మెల్యే తీగల సత్యనారాయణరావు విగ్రహాన్ని, వీర తెలంగాణ సాయుధ పోరాట సెప్టెంబరు-17 స్ఫూర్తి చిహ్నంను శనివారం ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అధ్యక్షతన సీపీఐ శతాబ్ది ఉత్సవసభను నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాబోయే రోజులన్నీ కమ్యూనిస్టులేవనని ప్రపంచ దేశాల్లో నేపాల్, ఉత్తర కొరియా, చైనా లాంటి దేశాల్లో కమ్యూనిస్టు పార్టీ అధికారంలో ఉందని చెప్పారు. ప్రశ్నించే వారే కమ్యూనిస్టులని ఎర్ర జెండాను చూస్తే ప్రధాని మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు వణుకుపుడుతుందన్నారు. 2026 మార్చి వరకు దేశంలో నక్సలైట్లను ఉంచమని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చెబుతున్నారని, చనిపోతున్న వారెవరు మన తమ్ముల్లే కదా! వారు సీపీఐ నుంచి విడిపోయిన వారేనని చెప్పారు. పేదల కోసం పోరాడే వాళ్ల అడవులు, జైల్లో ఉంటూంటే దోపిడీదారులు చట్టసభల్లోకి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యలపై అలుపెరగని పోరు

సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యుడు వెంకట్‌రెడ్డి

1925లో కమ్యూనిస్టు పార్టీ పుట్టిందని, నాటి నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు కొనసాగించినట్లు సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచందర్‌నాయక్ మాట్లాడుతూ మార్పుకోరే వారు కమ్యూనిస్టులని, గత ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ కలిసి రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌ను కూకటి వేళ్లతో పేకిలించినట్లు చెప్పారు. మానుకోట ఎంపీ పోరిక బలరాంనాయక్ మాట్లాడుతూ పేదల పక్షాన పోరాడిన తీగల సత్యనారాయణరావు ఆశయాలను కొనసాగించాలని సూచించారు. మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ మాట్లాడుతూ తొలి ఎమ్మెల్యే తీగల సత్యనారాయణరావు స్ఫూర్తిదాయకమని చెప్పారు.

తొలుత ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ నుంచి మూడు కొట్లసెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎర్ర జెండాలు, రెడ్ షర్టులతో పార్టీ శ్రేణులు ర్యాలీలో పాల్గొనడంతో మానుకోట పట్టణం ఎరుపెక్కింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రాంమోహన్‌రెడ్డి, తొలి ఎమ్మెల్యే తీగల సత్యనారాయణరావు కుటుంబసభ్యులు విజయ, రేణుక, అరుణ, కమలాకర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, తమ్మెర విశ్వేశ్వరరావు, సీపీఐ మునిసిపల్ ఫ్లోర్‌లీడర్, బి.అజయ్‌సారథి రెడ్డి, నల్లు సుధాకర్‌రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, నీరజారెడ్డి, పెరుగుకుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, చిదిరాల జ్ఞానేశ్వర్, నెల్లూరి నాగేశ్వర్‌రావు, మేక వీరన్న, కేతరాజు ఉప్పలయ్య, పాండు రంగాచారి, నక్క నాగార్జున, బిక్షపతి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

సెల్‌ఫోన్ తెచ్చిన తగాదాతో ఆత్మహత్య


వెన్నెల (ఫైల్)

ఇనుగుర్తి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మహ బూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం రాముతండా శివారు రూప్లాతండాకు చెందిన నూనావత్ వెన్నెల (25) గడ్డినివారణ మందుతాగి, చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి వరంగల్ ఎంజీఎంలో మృతి చెందినట్లు ఎస్ఐ మురళీధర్‌రాజ్ తెలిపారు. ఈనెల 2న వెన్నెల కుమారుడు సెల్‌ఫోన్‌లో ఆటలాడుతూ కిందపడేయడంతో పాడై పోయింది. దీంతో తన కుమారుడిని కొట్టడంతో విషయం తెలిసిన ఆమె భర్త వెన్నెలను కొట్టాడు. క్షణికావేశంతో అదేరోజున గడ్డిమందు తాగింది. ఆమెను వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తల్లి పద్మ శనివారం ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బోర్లకు అనుమతి ఇవ్వాలని రైతుల ధర్నా


ధర్నా చేస్తున్న రైతులు

గోవిందరావుపేట, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ భూముల్లో బోర్లు వేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ రైతులు నిరసనకు దిగారు. రైతు సంఘం ఆధ్వర్యంలో ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని పస్రా ఫారెస్టు కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రైతుసంఘం రాష్ట్ర నాయకుడు తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ 60 సంవత్సరాల నుంచి రైతులు రెవెన్యూ భూముల్లో కాస్తుకబ్జాలో ఉన్నారని, సర్వేనంబర్ 175లో 2,200 ఎకరాలు, రెవెన్యూభూమి సర్వేనంబర్ 95లో 30ఎకరాలు, సర్వేనంబర్ 41లో 183 ఎకరాలు ఉన్నాయని అన్నారు. ఈ భూముల్లో ఏడో విడత భూ పంపిణీలో ప్రభుత్వం అసైన్‌మెంట్ పట్టాలు ఇచ్చిందని, అంతేకాకుండా సర్వే నంబర్ 175లో అప్పటి సీఎం కేసీఆర్ ధరణి పట్టాలు ఇచ్చారని అన్నారు. ఆభూముల్లో రైతులు బోర్లు వేసుకునేందుకు ప్రయత్నిస్తుంటే పస్రా ఫారెస్టు ఎఫ్ఆర్‌వో బోర్లు వేయకుండా అడ్డం తిరిగి రైతులను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. వెంటనే రైతులు బోర్లు వేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని, లేనట్లయితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు మారపోయిన సారయ్య, పుష్పాల రాజన్న, గజ్జి ఎలేందర్, లకావత్ రాంచందర్, అంబాల మురళి, అన్నమయ్య, నల్లూరి రామకృష్ణ, బుర్రి వీరయ్య, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో శాశ్వత వైద్యశాలను

ఏర్పాటు చేయాలి

మంత్రి సీతక్కకు డీఎంహెచ్‌వో విజ్ఞప్తి

ములుగు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): మేడారంలో శాశ్వత ప్రాతిపదికన 30పడకల సామాజిక వైద్యశాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను ములుగు డీఎంహెచ్‌వో గోపాల్‌రావు కోరారు. క్యాంపు కార్యాలయంలో మం త్రిని శనివారం కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. జాతరతో సంబంధం లేకుండా నిరంతరం భక్తులు తరలివస్తుండటంతో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఫిబ్రవరిలో జరిగే చిన్న జాతర కోసం మెడికల్ క్యాంపుల నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు వెల్లడించారు. మౌలిక సౌకర్యాల కల్పన, మందులకు నిధులు సమకూర్చాలని కోరారు.

ములుగు ఏరియా వైద్యశాలలో ఎంఆర్ఐ స్కాన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా మల్లంపల్లిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటుకు సహకారమందించాలని విన్నవించారు. ఆయన వెంట టీబీ నియంత్రణాధికారి డాక్టర్ చంద్రకాంత్ ఉన్నారు.


సీతక్కను సన్మానించిన జేఏసీ నాయకులు

మంత్రి సీతక్కను శనివారం ములుగులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ సంఘాల జేఏసీ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలు లేని పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటుకు ఆన్‌లైన్ గ్రీవెన్స్‌కు శ్రీకారం చుట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ నాగేశ్వర్‌రావు, జిల్లా అధ్యక్షుడు బర్మావత్ శ్రీనివాస్, వివిధశాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


మేడారం చిన్న జాతర ప్రణాళికను మంత్రి సీతక్కకు వివరిస్తున్న డీఎంహెచ్‌వో

మాదిగ ఉద్యమ నేతకు పద్మశ్రీ

(5వ పేజీ తరువాయి)



వరంగల్‌లోనే గడిచింది. ప్రాథమిక విద్య న్యూశాయంపేటలోని ప్రభుత్వ పాఠశాలలో సాగగా, పదోతరగతి, ఇంటర్ హనుమకొండలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల, జూనియర్ కళాశాలలో చేశారు.

అణగారిన వర్గాల కోసం..

మంద కృష్ణమాదిగ మొదట పీపుల్స్‌వార్ పార్టీ సానుభూతి పరుడిగా పని చేశారు. చిన్నతనం నుంచే అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడే తత్వం ఉన్న ఆయన పీపుల్స్‌వార్‌లో చేరి కొంత కాలం సీవోగా పని చేసి అరెస్టయ్యారు. నక్సల్స్ సానుభూతి పరుడైప్పటికీ ఆయన ఆ తర్వాత కాలంలో చట్టపరమైన మార్గాల ద్వారా అట్టడుగు దళిత వర్గాల హక్కులను సాధించేందుకు తీవ్రవాదాన్ని విడిచిపెట్టారు. తర్వాత చదువుకు స్వస్తి చెప్పి పూర్తిగా సామాజిక కార్యకర్తగా పలు ప్రజా ఉద్యమాల్లో మరింత చురుకుగా పాల్గొనడం ప్రారంభించారు. రిజర్వేషన్ల అమలులో మాదిగలకు జరుగుతున్న అన్యాయంపై గళం విప్పారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పాటు చేసి మూడు దశాబ్దాలుగా ఉద్యమిస్తున్నారు.

ఎంఆర్‌పీఎస్ ఆవిర్భావం:

1994 జులై 7న ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో మాదిగ దండోరా నినాదంతో కృష్ణమాదిగ నేతృత్వంలో మొదట 20 మంది యువకులతో ఎంఆర్‌పీఎస్ ఆవిర్భవించింది. ఎస్సీ రిజర్వేషన్లను ఎస్సీ కులాల జనాభా నిష్పత్తి ప్రకారం విభజించి దళితుల్లో అత్యధికంగా వెనుకబడి కులాలకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో దండోర ఉద్యమం కృష్ణమాదిగ నాయకత్వంలో ముందుకు సాగింది. అణగారిన కులాల ఆత్మగౌరవం, సమన్యాయం డిమాండ్‌తో బయలుదేరిన దండోరా ఉద్యమం అనతి కాలంలోనే నాటి ఉమ్మడి రాష్ట్రంలో బలమైన ఉద్యమ సంస్థగా ఎదిగి.. అణగారిన కులాల గొంతుకగా నిలిచింది. దండోరా ఉద్యమం ఇచ్చిన స్ఫూర్తితో రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటకల్లో సైతం ఎస్సీ వర్గీకరణ ఉద్యమాలు బయలుదేరాయి. రాష్ట్రాల ఎల్లలు దాటిన ఈ ఉద్యమం దేశంలోనే దళిత హక్కులపై దేశవ్యాప్తంగా సరికొత్త చర్చకు దారి తీసింది. ఆత్మన్యూనతా భావంతో బాధపడుతున్న మాదిగలు చివరకు పేరు చివరన మాదిగ అని జోడించుకునే స్థాయికి వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపిన ఘనత మందకృష్ణకే దక్కుతుంది. విస్తృత దళిత ఉద్యమంలో భాగంగా మంద కృష్ణ 1985లో కారంచేడు, 1991లో సుందూరుల్లో జరిగిన మారణ కాండలపై గళమెత్తారు.

మానవీయ ఉద్యమాలకూ..

మంద కృష్ణమాదిగ తనదైన పద్ధతిలో ఓ వైపు మాదిగ హక్కుల కోసం ఉద్యమిస్తూనే మరో వైపు పలు మానవీయ ఉద్యమాలను సైతం చేపట్టారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హయాంలో గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత వైద్యం అందచేయాలనే ఉద్యమానికి కూడా దండోరా ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు.

చాలా కాలంగా పాలకుల నిర్లక్ష్యానికి గురైన వికలాంగుల పక్షాన కూడా మంద కృష్ణ నిలబడ్డారు. వీరికి సరైన న్యాయం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం నడిపారు. మంద కృష్ణ పోరాట ఫలితంగానే తెలుగు రాష్ట్రాల్లోని వికలాంగులకు ప్రస్తుతం పింఛన్ అందుతోంది. వృద్ధులు, వితంతువుల పక్షాన కూడా ఆయన పలు పోరాటాలు చేశారు.

రాజకీయాల్లో క్రియాశీలకంగా..

మంద కృష్ణ మాదిగ ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని వివిధ రూపాల్లో విస్తరిస్తూనే రాజకీయాల్లో సైతం క్రియాశీలకంగా వ్యవహరించారు. 2004 ఎన్నికల్లో ఖమ్మం జిల్లా మధిర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా, 2009లో మరో సారి అదే నియోజకవర్గం నుంచి త్రిలింగ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2014లో తన సొంత పార్టీ అయిన మహాజన సోషలిస్టు పార్టీ పక్షాన వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి పోటీ చేసినప్పటికీ గెలుపు సాధించలేకపోయారు.

ప్రధాని మోదీకి సన్నిహితంగా..

దండోరా ఉద్యమ నేపథ్యంగానే మంద కృష్ణ మాదిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సన్నిహితుడయ్యాడు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన మాదిగ దండోర విశ్వరూప సభకు స్వయంగా హాజరైన నరేంద్ర మోదీ ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి తన మద్దతు ప్రకటించారు. ఇటీవల లోకసభ ఎన్నికల సందర్భంగా హనుమకొండలో జరిగిన బీజేపీ ఎన్నికల ప్రచార సభల్లో నరేంద్ర మోదీ, కృష్ణమాదిగ వేదికను పంచుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణ చేసి తీరుతామని మోదీ ప్రకటించారు. ఆ సమయంలో భావోద్వేగానికి గురైన కృష్ణమాదిగ కన్నీరు పెట్టుకున్నారు. దీంతో ఆయన్ను మోదీ హత్తుకుని ఊరడించిన సన్నివేశం నేటికీ అందరి కళ్లలో మెదులుతూనే ఉంది. ఇక 30 ఏళ్ల పాటు ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ సాగించిన పోరాటం చివరకు ఫలించే దశకు చేరుకుంది. గతేడాది ఆగస్టు 1 సుప్రీం కోర్టు కూడా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. కానీ అమల్లో ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నాయంటూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ౧వేల గొంతుకలు.. లక్ష డప్పులు కార్యక్రమం ద్వారా ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు.

మందకృష్ణ మాదిగ గురించి..



తల్లిదండ్రులు : కొమురమ్మ, కొమురయ్య
భార్య : జ్యోతి
సంతానం : ఒక కూతురు, ఇద్దరు కుమారులు
జననం : 1965
స్వస్థలం : హనుమకొండ హంటర్ రోడ్డులోని న్యూశాయంపేట
విద్యాభ్యాసం : న్యూశాయంపేటలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య, హనుమకొండలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల, జూనియర్ కళాశాలల్లో పదో తరగతి, ఇంటర్ చదివారు.



వడ్డేపల్లి చెరువు వద్ద రైల్వే వంతెన పైనుంచి పొగమంచులో వెళ్తున్న రైలు


పొగ మంచు అందాలు



శీతాకాలం తెల్లవారుజామున.. మంచుకురిసే వేళ.. ప్రకృతి అందాలు రెట్టింపవుతాయి. ఓ వైపు కమ్మిన పొగమంచు.. మరోవైపు పూవులను, సాలెగూళ్లను పట్టిన మంచు బిందువులు కనుల విందు చేస్తుంటాయి. శనివారం తెల్లవారు జామున వడ్డేపల్లి చెరువు సమీపంలో ఇదిగో ఇలా ప్రకృతి రమణీయ దృశ్యాలు ఆకట్టుకున్నాయి.

ఫోటోలు : 'ఆంధ్రజ్యోతి' స్టాఫ్ ఫొటో గ్రాఫర్, హనుమకొండ







నీటి బిందువులతో సాలె గూడు

ప్రజలను మోసగిస్తున్న రేవంత్ సర్కార్

- స్థానిక సంస్థల ఎన్నికల కోసమే గ్రామ సభలు
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, చిత్రంలో మాజీ ఎమ్మెల్యేలు రాజయ్య, వినయ్‌భాస్కర్, నరేందర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి

హనుమకొండ టౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో గ్రామసభలలో ప్రజలు ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ధ్వజమెత్తారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో హనుమకొండ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజాపాలన అని, పేదలకు సంక్షేమ పథకాలు అని మాయమాటలు చెప్పి.. కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అరాచక, పోలీస్ పాలన చేస్తున్నాదన్నారు. గ్రామసభలలో రైతులు రుణమాఫీ కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని విమర్శించారు. దావోస్, సింగపూర్ పోయి సీఎం రేవంత్‌రెడ్డి రూ.లక్ష కోట్లు తీసుకువస్తున్నట్లు చెబుతున్నారని, ఒక్క రూపాయి కూడా తేలేదని విమర్శించారు. రాష్ట్రంలో పోలీసులను పార్టీ కార్యకర్తలుగా వాడుకుంటున్నారని, వారితో బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఎర్రబెల్లి ఆరోపించారు. రాష్ట్రంలో మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పోలీసు అధికారులు గుర్తు పెట్టుకోవాలని అన్నారు. తప్పుడు కేసులు పెట్టిన పోలీసులను వదిలిపెట్టమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల కోసమే గ్రామసభల పేరుతో హడావుడి చేస్తోందని, అధికారులు వాస్తవ పరిస్థితిని ప్రజలకు వివరించాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రజాపాలన గ్రామ సభలలో ఎన్నికల హామీలపై ప్రజలు నిలదీశారని, ఎక్కడ కూడా గ్రామసభలు విజయవంతం కాలేదని ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.

మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో ఇప్పటివరకు 409మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఈ ఆత్మహత్యలకు సీఎం రేవంత్‌రెడ్డే కారణమన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రజాపాలన గ్రామసభల్లో పాల్గొనకుండా క్రికెట్ పోటీలలో పాల్గొంటున్నాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 40శాతానికి మించి రుణమాఫీ కాలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. వందల మంది పోలీసులతో గ్రామ సభలు నిర్వహించారని విమర్శించారు. గ్రామసభలో ఒక్క లబ్ధిదారుడిని ఎంపిక చేయలేదన్నారు. నర్సంపేటలో పోలీస్‌స్టేషన్ ఎదుట మాజీ కౌన్సిలర్‌పై కాంగ్రెస్ అనుచరులు దాడి చేస్తే పోలీసులు బాధితులపైనే కేసులు పెట్టారని విమర్శించారు.

ఎమ్మెల్యేలకు 2ప్లస్ 2 ఏకే 47 తుపాకులు ఎందుకు ఇచ్చారని, ప్రజాక్షేత్రంలో ఏకే47లతో తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ వ్యవస్థలో లోపాలు ఉన్నాయన్నారు. రాజకీయ ఒత్తిడితోనే కేసులు పెడుతున్నారని, సీపీ అంబర్ కిషోర్‌ఝా కేసులపై సమీక్ష చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. గ్రామసభల పేరిట, దరఖాస్తులు, సర్వేలతో ప్రభుత్వం కాలయాపన చేస్తోం దన్నారు. సంక్షేమ పథకాలు అడిగితే దాడులు చేస్తారా? అని ప్రభుత్వాన్ని విమర్శించారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఎవ్వరిని తరిమికొడతారో చూద్దామని కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ.. మంత్రి కొండా సురేఖ గుమస్తాలను పెట్టుకొని పాలన చేస్తున్నారన్నారు. నగరంలో అభివృద్ధి ఆగి పోయిందని, గతంలో తీసుకువచ్చిన అభివృద్ధి కార్యక్రమాలకే కొబ్బరికాయలు కొట్టి కొండా సురేఖ ప్రజాపాలన అని చెప్పుకుంటున్నారన్నారు. కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, దాస్యం వినయ్‌భాస్కర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపునేని నరేందర్, రాష్ట్ర రైతు రుణవిమోచన కమిషన్ మాజీ ఛైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగ ఉద్యమ నేతకు పద్మశ్రీ

(5వ పేజీ తరువాయి)

వరంగల్‌లోనే గడిచింది. ప్రాథమిక విద్య న్యూశాయంపేటలోని ప్రభుత్వ పాఠశాలలో సాగగా, పదోతరగతి, ఇంటర్ హనుమకొండలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల, జూనియర్ కళాశాలలో చేశారు.

అణగారిన వర్గాల కోసం..

మంద కృష్ణమాదిగ మొదట పీపుల్స్‌వార్ పార్టీ సానుభూతిపరుడిగా పని చేశారు. చిన్నతనం నుంచే అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడే తత్వం ఉన్న ఆయన పీపుల్స్‌వార్‌లో చేరి కొంత కాలం సీవోగా పని చేసి అరెస్టయ్యారు. నక్సల్స్ సానుభూతిపరుడైనప్పటికీ ఆయన ఆ తర్వాత కాలంలో చట్టపరమైన మార్గాల ద్వారా అట్టడుగు దళిత వర్గాల హక్కులను సాధించేందుకు శ్రీవాదాన్ని విడిచిపెట్టారు. తర్వాత చదువుకు స్వస్తి చెప్పి పూర్తిగా సామాజిక కార్యకర్తగా పలు ప్రజా ఉద్యమాల్లో మరింత చురుకుగా పాల్గొనడం ప్రారంభించారు. రిజర్వేషన్ల అమలులో మాదిగలకు జరుగుతున్న అన్యాయంపై గళం విప్పారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పాటు చేసి మూడు దశాబ్దాలుగా ఉద్యమిస్తున్నారు.

ఎంఆర్‌పీఎస్ ఆవిర్భావం:

1994 జూలై 7న ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో మాదిగ దండోరా నినాదంతో కృష్ణమాదిగ నేతృత్వంలో మొదట 20 మంది యువకులతో ఎంఆర్‌పీఎస్ ఆవిర్భవించింది. ఎస్సీ రిజర్వేషన్లను ఎస్సీ కులాల జనాభా నిష్పత్తి ప్రకారం విభజించి దళితుల్లో అత్యధికంగా వెనుకబడి కులాలకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో దండోరా ఉద్యమం కృష్ణమాదిగ నాయకత్వంలో ముందుకు సాగింది. అణగారిన కులాల ఆత్మగౌరవం, సమన్యాయం డిమాండ్‌తో బయలుదేరిన దండోరా ఉద్యమం అనతి కాలంలోనే నాటి ఉమ్మడి రాష్ట్రంలో బలమైన ఉద్యమ సంస్థగా ఎదిగి.. అణగారిన కులాల గొంతుకగా నిలిచింది. దండోరా ఉద్యమం ఇచ్చిన స్ఫూర్తితో రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటకల్లో సైతం ఎస్సీ వర్గీకరణ ఉద్యమాలు బయలు దేరాయి. రాష్ట్రాల ఎల్లలు దాటిన ఈ ఉద్యమం దేశంలోనే దళిత హక్కులపై దేశవ్యాప్తంగా సరికొత్త చర్చకు దారి తీసింది. ఆత్మన్యూనతా భావంతో బాధపడుతున్న మాదిగలు చివరకు పేరు చివరన మాదిగ అని జోడించుకునే స్థాయికి వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపిన ఘనత మందకృష్ణకే దక్కుతుంది. విస్తృత దళిత ఉద్యమంలో భాగంగా మంద కృష్ణ



ఇటీవల హనుమకొండలో 'వేల గొంతులు.. లక్ష డప్పుల' సన్నాహక కార్యక్రమంలో డప్పుకొడుతున్న మంద కృష్ణ (ఫైల్)

1985లో కారంచేడు, 1991లో సుందూరుల్లో జరిగిన మారణ కాండలపై గళమెత్తారు.

మానవీయ ఉద్యమాలకూ..

మంద కృష్ణమాదిగ తనదైన పద్ధతిలో ఓ వైపు మాదిగ హక్కుల కోసం ఉద్యమిస్తూనే మరో వైపు పలు మానవీయ ఉద్యమాలను సైతం చేపట్టారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హయాంలో గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత వైద్యం అందించాలనే ఉద్యమానికి కూడా దండోరా ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. చాలా కాలంగా పాలకుల నిర్లక్ష్యానికి గురైన వికలాంగుల పక్షాన కూడా మంద కృష్ణ నిలబడ్డారు. వీరికి సరైన న్యాయం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం నడిపారు. మంద కృష్ణ పోరాట ఫలితంగానే తెలుగు రాష్ట్రాల్లోని వికలాంగులకు ప్రస్తుతం పింఛన్ అందుతోంది. వృద్ధులు, వితంతువుల పక్షాన కూడా ఆయన పలు పోరాటాలు చేశారు.

రాజకీయాల్లో క్రియాశీలకంగా..

మంద కృష్ణ మాదిగ ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని వివిధ రూపాల్లో విస్తరిస్తూనే రాజకీయాల్లో సైతం క్రియాశీలకంగా వ్యవహరించారు. 2004 ఎన్నికల్లో ఖమ్మం జిల్లా మధిర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా, 2009లో మరో సారి అదే నియోజకవర్గం నుంచి త్రిలింగ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2014లో తన సొంత పార్టీ అయిన మహాజన సోషలిస్టు పార్టీ పక్షాన వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి పోటీ చేసినప్పటికీ గెలుపు సాధించలేకపోయారు.

ప్రధాని మోదీకి సన్నిహితంగా..

దండోరా ఉద్యమ నేపథ్యంలోనే మంద కృష్ణ మాదిగ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సన్నిహితుడయ్యారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన మాదిగ దండోరా విశ్వరూప సభకు స్వయంగా హాజరైన నరేంద్ర మోదీ ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి తన మద్దతు ప్రకటించారు. ఇటీవల లోకసభ ఎన్నికల సందర్భంగా హనుమకొండలో జరిగిన బీజేపీ ఎన్నికల ప్రచార సభల్లో నరేంద్ర మోదీ, కృష్ణమాదిగ వేదికను పంచుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణ చేసి తీరుతామని మోదీ ప్రకటించారు. ఆ సమయంలో భావోద్వేగానికి గురైన కృష్ణమాదిగ కన్నీరు పెట్టుకున్నారు. దీంతో ఆయన్ను మోదీ హత్తుకుని ఓదార్చిన సన్నివేశం నేటికీ అందరి కళ్లలో మెదులుతూనే ఉంది. ఇక 30 ఏళ్ల పాటు ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ సాగించిన పోరాటం చివరకు ఫలించే దశకు చేరింది. గడిచిన ఆగస్టు 1 సుప్రీం కోర్టు కూడా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. కానీ అమల్లో ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నాయంటూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 'వేల గొంతులు.. లక్ష డప్పులు' కార్యక్రమం ద్వారా ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు.

మందకృష్ణమాదిగ గురించి..



తల్లిదండ్రులు	: కొమురమ్మ, కొమురయ్య
భార్య	: జ్యోతి
సంతానం	: ఒక కూతురు, ఇద్దరు కుమారులు
జననం	: 1965
స్వస్థలం	: హనుమకొండ హంటర్ రోడ్డులోని న్యూశాయంపేట
విద్యాభ్యాసం	: న్యూశాయంపేటలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య, హనుమకొండలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల, జూనియర్ కళాశాలల్లో పదోతరగతి, ఇంటర్ చదివారు.

రానున్న రోజుల్లో బీఆర్ఎస్ భూస్థాపితం ఖాయం

- పదేళ్లలో ఆ నాయకులు ఒక్క హామీ నెరవేర్చలేదు
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ డీసీసీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు, ఎమ్మెల్సీ సారయ్య, మేయర్ సుధారాణి, ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు

హనుమకొండ కలెక్టరేట్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): అధికారం పోయిందన్న బాధ నుంచి ఇంకా బీఆర్ఎస్ నాయకులు కోలుకోలేదని, ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్న ఆ నాయకులు రానున్న రోజుల్లో భూస్థాపితం వడం ఖాయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడారు. ముందుగా బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ వరంగల్ పర్యటనకు వచ్చినప్పుడు వరంగల్ నగరానికి రూ.300కోట్లు ఇస్తానన్న నిధులు, కేటీఆర్ వరంగల్‌కు వచ్చి ఇచ్చిన హామీలను స్క్రీన్ ద్వారా విలేకరులకు చూపించారు.

అనంతరం ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. పదేళ్లలో ఒక్క హామీని నెరవేర్చని నాయకులు ఇప్పుడు వరంగల్ అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తామని చెప్పిన నేతలు.. ఇప్పుడు ఎక్కడపోయారన్నారు. పారదర్శకంగా పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి నాళ్లలోనే ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. నిజమైన అర్హులకు న్యాయం జరిగేలా సర్వేలు చేపట్టి పథకాలు చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రేషన్ కార్డుల ప్రక్రియ, ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నేతలు.. రెండు పడకల ఇళ్లను ఎందుకు అందించలేకపోయారని ప్రశ్నించారు. ఆ పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో.. ఎంత మందికి రేషన్‌కార్డులు ఇచ్చారో చెప్పాలని నిలదీశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని అంటున్నారని, బీఆర్ఎస్‌కు లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు రిక్త స్థానం కల్పించి ఎప్పుడో బుద్ధిచెప్పారని ఎద్దేవా చేశారు. రానున్న ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు పట్టం కడతారని నాయిని ధీమా వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చార్ ధమాకా..!

- నేడు నాలుగు కొత్త పథకాలకు ప్రభుత్వం శ్రీకారం
- రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా స్కీమ్‌లు ప్రారంభం
- ఫిబ్రవరి ఒకటి నుంచి మార్చి చివరి నాటికి అర్హులందరికీ అందేలా చర్యలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు ఇప్పటికే పలు హామీలను నెరవేరుస్తూ వస్తున్న ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని కొత్తగా నాలుగు పథకాలను అమలు చేసేందుకు సిద్ధమైంది. ఇందుకోసం ఈ నెల 21వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు ప్రతీ గ్రామంలో గ్రామ సభలను నిర్వహించింది. రేషన్‌కార్డులతో పాటు రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు శ్రీకారం చుట్టనుంది.

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 1,717 గ్రామాల నుంచి 3,18,338 దరఖాస్తులను స్వీకరించింది. వీటిలో అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలో 86,237 దరఖాస్తులు వచ్చాయి. హనుమకొండ జిల్లా నుంచి 57,477 దరఖాస్తులు, వరంగల్ జిల్లా నుంచి 57,008 దరఖాస్తులు, ములుగు జిల్లా నుంచి 42,6 57, భూపాలపల్లి జిల్లా నుంచి 40,711, జనగామ జిల్లా నుంచి 34,248 దరఖాస్తులు వచ్చాయి. ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, లబ్ధిదారులను గుర్తించనున్నారు.

ఆ మూడింటికే దరఖాస్తుల వెల్లువ

ప్రభుత్వం కొత్తగా నాలుగు పథకాలను అమలు చేస్తుండగా, రైతు భరోసా మినహా మిగతా మూడు పథకాల కోసం ప్రజలు అధికసంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తుల్లో అత్యధికంగా రేషన్‌కార్డుల కోసం 1,49,478మంది దరఖాస్తులు చేసుకున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో కొత్తగా రేషన్‌కార్డులు మంజూరు చేయకపోవటంతో చాలామంది కార్డుల కోసం తహసీల్దార్ కార్యాలయాలు, పౌరసరఫరాల శాఖ అధికారుల చుట్టూ చక్కర్లు కొట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులను ఆహ్వానించటంతో కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు వచ్చిపడుతున్నాయి. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పరిస్థితి ఇంతే. 2015-18 వరకు రెండు విడతల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి వరంగల్ జిల్లాకు 32వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేసింది. వాటిలో పదివేల ఇళ్లు కూడా లబ్ధిదారులకు పంపిణీ చేయలేదు. దీంతో సొంతింటి కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 87,528 మంది దరఖాస్తులు చేసుకున్నారు. సొంత జాగా ఉన్నవారికే ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుండటంతో లబ్ధిదారుల నుంచి బారీగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఒక్క మహబూబాబాద్ జిల్లా నుంచే ఇందిరమ్మ ఇళ్ల కోసం 30,611 దరఖాస్తులు రాగా, వరంగల్ జిల్లా నుంచి 20,578 మంది దరఖాస్తు చేసుకున్నారు. భూమిలేని నిరుపేదలకు ఏటా రూ.12వేల సాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించటంతో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 50,276మంది దరఖాస్తు చేసుకున్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం 20రోజుల పని దినాలు ఉండాలనే నిబంధనను ప్రభుత్వం విధించింది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 7,39,614 జాబ్‌కార్డులు ఉండగా, 15,25,252మంది కూలీలు ఉన్నారు. అయితే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సాయం కోసం కేవలం 50,276 మంది దరఖాస్తు చేసుకున్నారు.

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గణతంత్ర దినోత్సవం నుంచి కొత్తగా నాలుగు పథకాలను ప్రారంభించేందుకు సన్నద్ధమైంది. ఈ మేరకు ఈ నెల 21వ తేదీ నుంచి నాలుగు రోజులు పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించింది. 3,18,338మంది దరఖాస్తులు చేసుకోవటంతో వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంది. తొలుత ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 76మండలాల నుంచి ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి నాలుగు పథకాలను అమలు చేయాలని నిర్ణయించారు. 26వ తేదీన మధ్యాహ్నం 1గంటకు

నేడు మండలానికో గ్రామంలో అమలు

ఎంపిక చేసిన గ్రామాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పర్యటించి లబ్ధిదారులకు కొత్త పథకాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ఇవ్వనున్నారు. ఈ గ్రామాల్లో అర్హులైన వారికి నూరుశాతం ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, రైతుభరోసా పథకాలను అందించనున్నారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి మిగతా లబ్ధిదారుల దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించనున్నారు. మార్చి చివరి నాటికి అర్హులైన వారికి ప్రభుత్వం కొత్త పథకాలను అమలు చేయాలని నిర్ణయించింది.

రైతుభరోసాకు కోతలే..

అర్హులైన వారికి రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రాళ్లు, రప్పలు, సాగుకు యోగ్యంకాని భూములను గుర్తించి రైతుభరోసాను నిలిపి వేయనుంది. గత ప్రభుత్వం రైతుబంధు పథకం కింద ఎకరానికి ఏటా రెండు పంటలకు రూ.10వేల పెట్టుబడి సాయాన్ని అందించింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రైతుభరోసాగా మార్చి ఏటా రెండు పంటలకు ఎకరాకు రూ.15వేల సాయం అందిస్తామని హామీ ఇచ్చింది. గడిచిన వానాకాలం, యాసంగి పంటలకు ప్రభుత్వం రైతు భరోసా సాయాన్ని అందించలేదు. దీంతో ఈ పథకం ఉంటుందా..? ఉండదా? అనే ఆందోళన రైతుల్లో వ్యక్తమైంది. ఈ క్రమంలో కొత్తగా అమలు చేయనున్న నాలుగు పథకాల్లో రైతు భరోసా కూడా ఉండటంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఏటా ఎకరానికి ఇస్తామన్న రూ.15వేలకు బదులు రూ.12వేలే ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో రైతుల్లో కొంత అసంతృప్తి వ్యక్తమైంది. ఇక ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 8,89,787మంది రైతులకు గత ప్రభుత్వం రైతుబంధు పథకం కింద రూ.903.93కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం సాగుకు యోగ్యమైన భూములకే రైతుభరోసా ఇస్తామని ప్రకటించింది. ఈ మేరకు సాగుయోగ్యమైన భూములను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు వివరాలు సేకరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సాగుకు యోగ్యంకాని 27,468 ఎకరాల భూములను అధికారులు గుర్తించారు. వీటికి మినహా మిగతా రైతులకు రైతు భరోసా అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. అలాగే కొత్తగా రైతు భరోసా కోసం 3,506మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. వీరి దరఖాస్తులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాత రైతుభరోసాను అమలు చేయనున్నారు.

ఉమ్మడి జిల్లాలో నాలుగు పథకాల కోసం గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులిలా..

జిల్లా	రేషన్ కార్డులు	ఇందిరమ్మ ఇళ్లు	రైతు భరోసా	ఆత్మీయ భరోసా	మొత్తం
వరంగల్	28,868	20,578	580	6,982	57,008
హనుమకొండ	32,987	19,585	388	4,517	57,477
జనగామ	14,532	13,955	491	5,270	34,248
మహబూబాబాద్	37,954	30,611	561	17,111	86,237
భూపాలపల్లి	20,186	12,661	520	7,344	40,711
ములుగు	14,951	17,688	966	9,052	42,657
మొత్తం	1,49,478	87,528	3,506	50,276	3,18,338


తొర్రూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు


మరిపెడలో ర్యాలీని ప్రారంభిస్తున్న తొర్రూరు ఆర్డీవో గణేష్


మహబూబాబాద్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం

• కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

• జిల్లాలో జాతీయ ఓటరు దినోత్సవం

మహబూబాబాద్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటుహక్కు నమోదు చేసుకోవాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటుహక్కు ఎంతో విలువైనదని, దానిని నమోదు చేసుకుని వినియోగించుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరు ఓటుహక్కుపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. అనంతరం నూతన ఓటర్లకు ఎపిక్ కార్డులను పంపిణీ చేసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు. జిల్లా అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మచారి, జిల్లా అధికారులు మరియన్న, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

● మునిసిపల్ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, కమిషనర్ నోముల రవీందర్, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, సిబ్బంది శ్రీధర్, కుమార్ పాల్గొన్నారు.

● నలంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ చేపట్టి వివేకానంద సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, టౌన్ సీఐ దేవేందర్, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ, ప్రిన్సిపాల్‌లు కృష్ణప్రసాద్, శ్రీపాల్‌రెడ్డి, శంకర్, కృష్ణారావు, ప్రసాద్, రమేష్, గౌస్‌పాష పాల్గొన్నారు.

వివిధ మండలాల్లో..

మరిపెడ తహసీల్దార్ కార్యాలయంలో డోర్నకల్ నియోజకవర్గ స్థాయి ఓటర్స్‌డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఓటుహక్కు ప్రాధాన్యతపై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. సీనియర్ ఓటర్లను సన్మానించారు. కొత్త ఓటర్లకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మెమెంటో అందించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఆర్డీవో గణేష్, మరిపెడ తహసీల్దార్ సైదులు, ఎంఈవో అనిత, ఆర్ఐ శరత్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

● దంతాలపల్లి మండలకేంద్రంలో ఓటర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, ఎంపీడీవో వివేక్‌రాం, ఎంపీవో అప్సర్‌పాష పాల్గొన్నారు.

●నర్సింహులపేట మండల కేంద్రంలోని రెవెన్యూ, పంచాయతీరాజ్‌శాఖల ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీవో యాకయ్య, డిప్యూటీ తహసీల్దార్ సంజీవ, ఆర్ఐ, అఖిల్ పాల్గొన్నారు.

● తొర్రూరులో తహసీల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. అనంతరం క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్, పీఈటీ ప్రవీన్‌రెడ్డి, హెచ్ఆర్ లక్ష్మీనారాయణ, ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● ఇనుగుర్తి మండల కేంద్రంలో ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. ఆర్ఐ నర్సింహారావు, డీటీవో రవీందర్, ఎంఈవో రూపారాణి, ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

● డోర్నకల్‌లో జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మునిసిపల్ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్డు వరకు మునిసిపల్, రెవెన్యూ, మెప్మా సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణవేణి, మునిసిపల్ కమిషనర్ వెంకటస్వామి, డీటీ వీరన్న పాల్గొన్నారు.

● కురవి మండల కేంద్రంలో ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్ఐ లక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

● గూడూరు మండల కేంద్రంతో పాటు సీతానగరం ప్రభుత్వ పాఠశాలలో ఓటరు దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ శ్వేత, హెచ్ఎంలు సదాశివ, పులి దేవేందర్, ఉపాధ్యాయులు గుంటి శ్రీనివాస్, లచ్చయ్య పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి

తొర్రూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని ఆర్టీసీ కరీంనగర్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) ఖుస్రోషాఖాన్ సూచించారు. శనివారం తొర్రూరు ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రయాణికులతో మాట్లాడి బస్సు సర్వీసుల వివరాలు, బస్టాండ్ ఆవరణలో సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ప్రయాణీ కులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వీసులను నడపాలన్నారు. బస్టాండ్ ఆవరణలో ఉన్న వ్యాపారులను పరిశీలించి నిబంధన ల మేరకు విక్ర యాలు చేయాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలుంటాయన్నారు. ప్రయాణీకు లకు ఇబ్బంది కలిగిస్తే ఆర్టీసీ అధికారులు వెంటనే వ్యాపారులపై చర్యలు తీసు కోవాలన్నారు. బస్టాండ్ ఆవరణలో సిబ్బందికి ఏర్పాటు చేసిన రెస్ట్ రూమ్‌లు, తాగు నీటి సౌకర్యం, కంట్రోల్ రూమ్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్య క్రమంలో ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్, తొర్రూరు డీఎం పద్మావతి, ఎస్టీఐ రజిత, ఎంఎఫ్ విజయ్‌కుమార్ ఉన్నారు.

మానుకోట పట్టణాభివృద్ధికి కృషి : ఎమ్మెల్సీ


సీసీ రోడ్డు పనులకు శంకు స్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు

మహబూబాబాద్ టౌన్, జనవరి25 (ఆంధ్రజ్యోతి) : దినదినాభివృద్ధి చెంది జిల్లా కేంద్రంగా ఎదిగిన మానుకోట పట్టణాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. మహబూబాబాద్ మునిసిపల్ 24వ వార్డు పరిధిలోని వడ్డెరకాలనీలో ఎమ్మెల్సీ రవీందర్‌రావు నిధులు రూ.8 లక్షలతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి అంతా కలిసికట్టుగా పని చేయాలని, అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్, మునిసిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, కిరణ్, రఘు, పిట్టల గోపాల్, పరుశురాములు, పిట్టల వేణు, దొంతరబోయిన మురళి, తుడుం నాగరాజు, బానోత్ నందులాల్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

మహబూబాబాద్ టౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో మునిసిపల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మునిసిపల్ ఉద్యోగుల జేఏసీ నాయకులు సింగు రమేష్, కదారి రామస్వామి, పి.శ్రీనివాస్, భారతి రమేష్, శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మహబూబాబాద్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మానుకోట, డోర్నకల్ ఎమ్మెల్యేలు మురళీనాయక్, రాంచందర్‌నాయక్, మానుకోట ఎంపీ బలరాంనాయక్‌కు శనివారం వినతి పత్రాలు అందించారు.

రైతుల రుణాలను మాఫీ చేయాలి

దంతాలపల్లి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ.రెండు లక్షల పైబడి ఉన్న రైతులకు రూ.2లక్షల రుణాన్ని మాఫీ చేస్తామన్న వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఇటీవల మంత్రి నాగేశ్వర్ రావు, ముఖ్యమంత్రి పలుమార్లు ఇచ్చిన హామీలో భాగంగా రూ.2 లక్షలు పైబడి ఉన్న బకాయిని చెల్లిస్తే సత్వరమే మిగతా సొమ్ము రూ.2లక్షలను రుణమాఫీ చేస్తామని, నేడు రూ.2 లక్షల వరకేనని అనడం సరికాదన్నారు. ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలన్నారు. లేని పక్షంలో రైతుల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

గృహాలు మంజూరు చేయాలి : బీజేపీ

గార్ల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా ఇంటింటి సర్వే ఆధారంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని బీజేపీ మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి కోరారు. శనివారం బీజేపీ నాయకులతో కలిసి అర్హులందరికి ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలి కోరుతూ ఎంపీడీవో మంగమ్మకు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభల పేరుతో పేదలను మోసం చేయడం జరుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వాంకుడోత్ వీర్యానాయక్, వీరన్న, రాంబాబు, గుగులోత్ దేవా నాయక్, రమేష్, ప్రదీప్ పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సీఐ


మాట్లాడుతున్న సైబర్‌క్రైం సీఐ వెంకటేశ్వర్లు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్‌క్రైం సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. మహబూబాబాద్‌లోని నలంద డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రతీరోజు 7 లక్షల మంది సైబర్ నేరాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. సెల్‌ఫోన్‌లకు అపరిచితుల నుంచి మెసేజ్‌లు, లింకులు వస్తే విద్యార్థులు వాటిని ఓపెన్ చేయవద్దని సూచించారు. ఎవరైనా అనుకోని పరిస్థితుల్లో సైబర్ నేరగాళ్ల బారిన పడినట్లయితే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులకు పరీక్ష కాలం ఆసన్నమైందని, చదువుపై దృష్టి సారించాలని సూచించారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, అవసరమైనప్పుడు మాత్రమే సెల్ ఫోన్ వినియోగించాలని పేర్కొన్నారు. ఈ సదస్సులో ఎస్సై ప్రభాకర్, కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందుకు రావాలి


గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ దేశీరాంనాయక్

నెహ్రూసెంటర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఏజెన్సీలో గిరిజన రైతుల ఆర్థిక బలోపేతం కోసం సోలార్ విద్యుత్‌ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తున్నామని, అందుకు రైతులు ముందుకు రావాలని గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ గుగులోతు దేశీరాంనాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏటీడీవో కార్యాలయ సమీపంలో శనివారం రైతుల అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ మండలాలైన బయ్యారం, గార్ల, గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లోని గిరిజన రైతులు సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు తమ భూములను కౌలుకు ఇవ్వడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఒక్కొక్క ప్లాంటేషన్‌కు నాలుగు ఎకరాల భూమి ఉపయోగపడుతుందన్నారు. ఎకరాకు రూ.12500లను సదరు రైతుకు కౌలుకు ఇవ్వబడుతుందన్నారు. సోలార్ విద్యుత్‌ప్లాంటేషన్ నిర్వహణకు గ్రామ రైతు సంఘాలు, డ్వాక్ర సంఘాల మహిళలకు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన కుసుం పథకం ద్వార తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మహిళ శక్తి పేరుతో ఆర్థిక బలోపేతం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ సదావకాశాన్ని గిరిజనులు, మహిళలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రంలో ఏసీఎంవో విజయ, ఆర్వోఎఫ్ఆర్ డీటీ వెంకన్న, పీసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్, అంగోతు చందులాల్ పాల్గొన్నారు.


జామ్లాతండా ఎస్సారెస్పీ కాలువ వద్ద రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న రైతుల

ఎస్సారెస్పీ జలాలను విడుదల చేయాలి

• జామ్లాతండా రైతులు రాస్తారోకో

నెల్లికుదురు, జనవరి25 (ఆంధ్రజ్యోతి) : ఎస్సారెస్పీ జాలాలు విడుదల చేయాలని నెల్లికుదురు శివారు జామ్లాతండా రైతులు ఎస్సారెస్పీ కాలువవద్ద రోడ్డుపై శనివారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రైతులు సం తోష్, బిచ్చా మాట్లాడారు. ఎస్సారెస్పీ నీరు అందకపోవడంతో వరి పొలా లకు నీరు అందడంలేన్నారు. కాలువలకు గండ్లు పడటంతో చివరి ఆయకట్టుకు నీరు అందడంలేదన్నారు. అధికారులు స్పందించి ఎస్సారెస్పీ జలాలువిడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో శ్రీను, వెంకన్న, వీరన్న, వాల్య, రవి. మంగ్యా, పాల్గొన్నారు.

రిటైర్డ్ రైల్వే ఉద్యోగులకు పెన్షనర్ల సన్మానం

డోర్నకల్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : రిటైర్డ్ రైల్వే ఉద్యోగులకు డోర్నకల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. రైల్వేలో పదవీవిరమణ పొంది 17 సంవత్సరాల అనంతరం ఉద్యోగులకు పూర్తిస్థాయిలో బెనిఫిట్స్ ఆ శాఖ అందిస్తోంది. ఉద్యోగ విరమణ పొంది 17 సంవత్సరాలు దాటిన వారికి ప్రతీ సంవత్సరం పెన్షనర్లు సన్మానించడం ఆనవాయితీగా వస్తోంది. రిటైర్డ్ రైల్వే ఉద్యోగులు కత్తుల బాలరాజు, మహబూబ్‌ఖాన్, భావ్‌సింగ్‌లను పెన్షనర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ చైర్మన్ రజాలీ, వైస్‌చైర్మన్ మల్లయ్య, సెక్రటరీ ఎల్లేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బెల్లి సర్వయ్య, వీరన్న, సీతారాం, యూసుఫ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆదివాసీలను విస్మరిస్తున్న పార్టీలు

• తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కుంజ నర్సింగరావు

కొత్తగూడ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీలను ఓటు బ్యాంక్‌గానే చూస్తు పదవులను మాత్రం వలసవాదులకు ఇస్తున్న రాజకీయ పార్టీలు ఆదివాసీలను విస్మరిస్తున్నాయని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కుంజ నర్సింగరావు ఆరోపించారు. కొత్తగూడలో శనివారం నిర్వహించిన సమావేశంలో నర్సింగరావు మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధికి తోడ్పడని భూర్జువ రాజకీయ పార్టీలు ఆదివాసీలను విచ్ఛిన్నం చేసేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. పాలక పార్టీలు వలసవాదులతో కలిసి ఆదివాసీలపై కొనసాగిస్తున్న దమనకాండకు వ్యతిరకంగా పోరాడుదదామని పిలుపునిచ్చారు. సమావేశంలో మండల కన్వీనర్ ఈక విజయ్‌కుమార్, సిద్ధబోయిన సంజీవ్, అల్లెం జంపయ్య, సిద్దబోయిన జీవన్, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్ షిప్‌లను ప్రభుత్వం విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : పెండింగ్‌లో ఉన్న ప్రైవేటీ డిగ్రీ, జూనియర్ కళాశాలల స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్ గుగులోతు సూర్యప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లో శనివారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కోట్లాది రూపాయల స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలన్నారు. అనంతరం యూనిట్ మహాసభ అధ్యక్ష, కార్యదర్శులుగా పవన్, గణేష్, గర్ల్స్ కన్వీనర్‌గా నందినిని నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బానోత్ సింహాద్రి, పవన్, గణేష్, వినయ్, చరణ్, మురళీ, అజయ్, భరత్ పాల్గొన్నారు.

మహా సభలను విజయవంతం చేయండి..

మహబూబాబాద్‌లో ఈనెల 29న నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ పట్టణ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కన్వీనర్ పట్ల మధు అన్నారు. మహబూబాబాద్‌లోని నూకల రాంచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం పట్టణ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. రాకేష్, చందు, సురేష్, వెంకటేశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలి

• డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నెల్లుట్ల భాస్కర్

కొత్తగూడ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులను చెల్లించాలని, బకాయిపడ్డ డీఏలను విడుదల చేయాలని, పీఆర్సీని అమలు చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నెల్లుట్ల భాస్కర్ డిమాండ్ చేశారు. డీటీఎఫ్ మండల కమిటీని శనివారం కొత్తగూడలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చాట్ల పొట్టయ్య, ప్రధాన కార్యదర్శిగా వాసం ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా జాటోత్ జుమ్మేలాల్, ఈసం ప్రమీల, అజ్మీరా కోటేశ్వర్, కార్యదర్శులుగా సుమన్, దశరత్, ఏలేంద్ర, సుధాకర్, కన్వీనర్‌గా యాప బ్రహ్మయ్య, సభ్యులుగా కృష్ణమోహన్, విజయ, ప్రదీప్, అకాడమిక్ సెల్ ఇన్‌చార్జీలుగా రవీందర్‌రెడ్డి, రాజ్‌కుమార్, పాషమియా, వెంకన్న ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షుడు నెల్లుట్ల భాస్కర్, పరిశీలకులుగా ఈసాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నిర్మూలనకు కృషి చేయాలి

• డీఎంహెచ్‌వో మురళీధర్

నెహ్రూసెంటర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు సుఖవ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని ఎయిడ్స్ నిర్మూలనకు కృషి చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి (డీఎంఅండ్‌హెచ్‌వో) గుండాల మురళీధర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఎయిడ్స్ నెలసరి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఐసీటీసీ కౌన్సిలర్లు, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, లింక్ వర్కర్, వర్డ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. సంపూర్ణ సురక్ష కేంద్రం ద్వారా హెచ్ఐవీ సుఖవ్యాధులకు సంబంధించిన సేవలు అన్ని ఒకేచోట ఉచితంగా అందజేయాలన్నారు. అంతేకాకుండా కన్సల్టెన్స్ చికిత్స, ఇతర సంబంధిత సేవలు కూడా ఉచితంగా అందించాలని మురళీధర్ సూచిం చారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్, శ్రావణ్ కుమార్, కొప్పు ప్రసాద్, జ్యోతి, రమేష్, కేవీ రాజు, శారద, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

డోర్నకల్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : పొన్నెకల్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డుప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్సపొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. దుబ్బతండాకు చెందిన ఇస్లావత్ భాషా (35) తన భార్య సుజాతతో కలిసి ద్విచక్రవాహనంపై వస్తుండగా, టిప్పర్ వారి ద్విచక్రవాహనంను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే 108 ద్వారా ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ భాషామృతి చెందాడు. మృతుడి భార్య సుజాతకు తీవ్రగాయాలయ్యాయి. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

• ఐదుగురిపై కేసు నమోదు

నెహ్రూసెంటర్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ జి.చిరంజీవి తెలిపారు. మహబూబాబాద్ మండలంలోని సీతలతండా, చిన్నలింగ్యా తండలలో గుడుంబా స్థావరాలపై శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారిపై మూడు కేసులు నమోదు చేవారు. వారివద్ద నుంచి 25 లీటర్ల గుడుంబా, 300 లీటర్ల బెల్లంపానకం, 130 కిలోల బెల్లం, 15కిలోల పటిక స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో నాగేశ్వర్‌రావు, గంగిశెట్టి మౌనిక, చంద్రశేఖర్, కిరిటీ పాల్గొన్నారు.

ఇద్దరికి రూ.60 వేల జరిమానా..

మహబూబాబాద్ మండలం బాబునాయక్‌తండాకు చెందిన బానోత్ కృష్ణ, తేజావత్ నరేష్ గతంలో గుడుంబా రవాణా చేస్తూ పట్టుబడగా.. వారిపై కేసులు నమోదయ్యాయి. శనివారం మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్‌రెడ్డి ముందు బైండోవర్ చేయగా, గుడుంబా రవాణా కేసులో ఒక్కొక్కరికీ రూ.30 వేల చొప్పున మొత్తం రూ.60 వేలను జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సీఐ చిరంజీవి తెలిపారు.

400 లీటర్ల బెల్లం పానకం స్వాధీనం

కొత్తగూడ, (ఆంధ్రజ్యోతి) : బోరింగ్ తండా, మూడుచక్రాలతండా, పొగుళ్లపల్లి, రౌతుగూడెంలో ఆదివారం ఎక్సైజ్ పోలీసులు దాడులు చేశారు. దాడులలో 10లీటర్ల గుడుంబా, 4వందల లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకున్నారు. బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఒకరిపై కేసు నమోదు చేశారు. నలుగురిని తహసీల్దారు రమాదేవి ఎదుట బైండోవర్ చేసినట్టు గూడూరు ఎక్సైజ్ సీఐ భిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నాటుసారా అమ్మిన, కొన్న, రవాణ చేసిన, సారా తయారీ ముడిసరుకు అమ్మినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సారా తయారీ కేంద్రాలపై, రవాణాపై నిఘా పెంచామని పేర్కొన్నారు. హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, సిబ్బంది సుధాకర్, నరేష్, యుగేందర్, నందకిషోర్ పాల్గొన్నారు.

గాంధీబజారులో రూ.50 వేల నగదు చోరీ

కురవి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని గాంధీబజారులో కావిండ్ల సైదమ్మ ఇంట్లోచోరీ జరిగింది.ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. సైదమ్మ ఉదయం కూలీ పనులకు వెళ్లి సాయంత్రం వచ్చి చూసే సరికి ఇంటి తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లో బీరువాలో ఉన్న రూ.50 వేల నగదును గుర్తు తెలియని దొంగలు దొంగిలించారు. ఈ విషయమై సైదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

జీపీ కార్యదర్శి అవినీతిపై డీఎల్‌పీవో విచారణ


తండాలో గ్రామస్థులతో మాట్లాడుతున్న డీఎల్‌పీవో కనకదుర్గ

కొత్తగూడ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : చెరువుముందు తండా పంచాయతీ కార్యదర్శి అవినీతి, విధుల్లో నిర్లక్ష్యంపై డీఎల్‌పీవో కనకదుర్గ శనివారం విచారణ చేశారు. ఇందిరమ్మ ఇళ్లసర్వేలో పంచాయతీ కార్యదర్శి జ్ఞానేశ్వరి గ్రామస్థుడు కాని వ్యక్తికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని, ప్రతీ దరఖాస్తుదారుడి నుంచి రూ.1500 నుంచి రూ.2000 వసులు చేశారని, గత ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్ చేయలేదని ఆరోపిస్తూ.. కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై గ్రామస్థులు 22న గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్‌కు రాసిన వినతిపత్రంను తహసీల్దారు రమాదేవికి అందజేశారు. స్పందించిన కలెక్టర్ విచారణకు ఆదేశించటంతో డీఎల్‌పీవో కనకదుర్గ శనివారం విచారణ చేపట్టారు. గ్రామపంచాయతీ భవనంలో గ్రామస్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ వివరాలను డీఎల్‌పీవో కనకదుర్గ దృష్టికి తీసుకెళ్లారు.

లయన్స్ ఆధ్వర్యంలో కుర్చీల బహూకరణ


వాటర్‌బాటిళ్లు పంపిణీ చేస్తున్న లయన్స్ ప్రతినిధులు

ఇనుగుర్తి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : అయ్యగారిపల్లి ప్రాథమిక పాఠశాలలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం ఆ గ్రామానికి చెందిన కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కుర్చీ, వాటర్‌బాటిళ్లను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వాణి, పాఠశాల చైర్‌పర్సన్ శ్రీరాం కవిత, మామిడి సోమయ్య, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.చంద్రశేఖర్, పాస్ట్ జడ్‌సీలు చిర్ర యాకాంతంగౌడ్, యర్నం శ్రీరాములు, బెజ్జం ప్రేమ్‌కుమార్, చింతా కరుణాకర్, మదిపెద్ది వెంకటేష్, బొల్లు సంపత్ పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలకు నీటిశుద్ధి యంత్రం అందజేత

ఇనుగుర్తి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం శనివారం వైటెక్ సిస్టమ్స్ ఆధ్వర్యంలో రూ.1.40 లక్షల విలువైన ఆర్వో నీటిశుద్ధి యంత్రాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ దామచర్ల, మనీష్ గౌరిశెట్టి, చైతన్య బీచ్చే, డాక్టర్ వెంకటేష్‌యాదవ్, స్పందనయాదవ్, గుండ వెంకన్న, బి.ఎల్లయ్య, ఆది చందు, రాయిలి శేఖర్ పాల్గొన్నారు.